

నారాయణపూర్‌లో మాట్లాడుతున్న ఎంపీపీ నాగజ్యోతి

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### విద్య కోసం అనేక పథకాలు, నిధులు మంజూరు చేస్తున్న సీఎం

### అభివృద్ధి పనులకు భూమి పూజలో ఎంపీపీ నాగజ్యోతి

బచ్చన్నపేట, అక్టోబర్ 3 : ప్రజా సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని ఎంపీపీ బావండ్ల నాగజ్యోతీ కృష్ణంరాజు అన్నారు. మంగళవారం మండలంలోని నారాయణపూర్, మన్‌సాన్‌పల్లి తదితర గ్రామాల్లో పాఠశాల అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ గదులు, కాంపౌండ్‌వాల్ నిర్మాణాల కోసం ఎంపీపీ నిధుల నుంచి రూ. 13.38 లక్షలు మంజూరు కాగా ఆ పనులకు ఎంపీపీ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. విద్యాభివృద్ధి కోసం ఎన్నో పథకాలు, నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా జనగామ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సహకారంతో అభివృద్ధి పరుగులు పెడుతున్నదన్నారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నాగజ్యోతి సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మాసపేట రవీందర్‌రెడ్డి, పంజాల తారాశ్రీధర్, ఎంపీటీసీలు అరుణా ఐలయ్య, మండల పరిషత్ సూపరింటెండెంట్ శ్రీనాథ్‌రెడ్డి, పీఆర్ ఏఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి దేవీప్రసాద్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌రావు, నాయకులు బావండ్ల కృష్ణంరాజు, ఐలయ్య, జనార్దన్‌రెడ్డి, నర్సిరెడ్డి, కాళ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★I, **MOHAMMED AMMAR HUSSAIN** (Old Name), R/o. H.No. 11-29-21, Deshaipet Road, Near Filter Bed, Warangal-506002, Here by I declare that, I have Changed my name to **MOHAMMED AMMAAR HUSSAIN** (New Name). NTW-0303

**CHANGE OF NAME**

I, **CHALAMALLA RAJU, S/o. CHALAMALLA SRINIVAS,** My Son's name previously entered in records as **CH. SAI RAKSHITH** instead of **SAI RAKSHIT REDDY CHALAMALLA** and residing at H.No. 1-187, Edullapally, Near Hanuman Temple, Yedullapally, Warangal-506135, T.S., India. and solemnly declare.

**CHANGE OF NAME**

★I, **MAMTHA BHATTAD** (Old Name), **W/o. NAVAL KISHOR BHATTAD,** R/o. Villa No. 62, Ramky Enclave, Station Road, Warangal Dist.-506002, T.S., have Changed my name as **MAMATHA BHATTAD** (New Name) **W/o. NAVAL KISHOR BHATTAD.** NTW-00

**RENT**

★వరంగల్ బీటుబజార్ అయ్యగారి దొడ్డి ఎదురు గల్లీలో గ్రౌండ్ ఫ్లోర్‌లో 2,000 Sft. గలది. కిరాయికి ఇవ్వబడును. ఆఫీసులకు, షాపులకు, గోదాములకు అనువైనది. సంప్ర: 9700386212. NTW-321567

**WANTED**

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844. NT-310380

**SHUTTERS FOR RENT**

★నిర్మల మాల్ నందు 12, 13 నెంబర్లు కలిగిన రెండు షటర్లు పొడుగు–20, వెడల్పు–24 గా ఉన్నవి. కిరాయికి ఇవ్వబడును. సంప్రదించండి K.Naveen, 6304966225, 9912819164. NTW-315335

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# కలెక్టర్‌పై చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

- ఉద్యోగ సంఘాల నేతల డిమాండ్
- భోజన విరామ సమయంలో నిరసన

జనగామ చౌరస్తా, అక్టోబర్ 3 : జిల్లా అభివృద్ధి కోసం అంకితాభావంతో అహర్నిశలు శ్రమిస్తున్న కలెక్టర్ సీహెచ్ శివలింగయ్యపై ఇటీవల కొందరు వ్యక్తులు చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీవోస్), తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ (ట్రెసా), తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (టీఎన్జీవోస్), ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు కలెక్టర్‌పై చేసిన అసత్య ఆరోపణలను ఖండిస్తూ, నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీజీవోస్ జిల్లా అధ్యక్షుడు సింగం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎన్ కోర్నేలియస్, ట్రెసా కార్యదర్శి పీ రవీందర్, టీఎన్జీవోస్ అధ్యక్ష, కార్యదర్శులు ఖాజా షరీఫ్, పెండెల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అందించడంలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ, కీలకంగా కలెక్టర్ శివలింగయ్య పనిచేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో ఉత్తమ సేవలందిస్తున్న ఆయనపై పలు పార్టీలకు చెందిన వ్యక్తులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం చేసిన ఆరోపణలు సరికావన్నారు. ఇకనైనా దుష్ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు

# కార్మిక గర్జనను విజయవంతం చేయాలి

జనగామ చౌరస్తా, అక్టోబర్ 3 : జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ స్కూల్ ఆవరణలో ఈ నెల 8న నిర్వహించనున్న భవన నిర్మాణ కార్మిక గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గబ్బెట గోపాల్‌రెడ్డి భవన్‌లో బహిరంగ సభ ప్రచార వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం తర్వాత భవన నిర్మాణ రంగం కార్మికులకు రెండో ఉపాధిగా మారిందని తెలిపారు. బహిరం గ సభకు సీపీఐ మాజీ శాసన సభా పక్షనేత చాడ వెం కట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్, కార్యదర్శి వెంకటేశం, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఉజ్జయిని రత్నాకర్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారబోయిన ప్రవీణ్ కుమార్ హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్, పాతూరి సుగుణమ్మ, ఆది సాయన్న, మంగళంపల్లి జనార్దన్, రావుల సదానందం, జువారి రమేశ్, జీడి ఎల్లయ్య, సుద్దాల యాదగిరి, అబ్రహం, మల్లయ్య, యాకూబ్, రాజు, రాములు, అంజయ్య, కనకయ్య, వేణుబాబు, విజయ, రజిత, స్వరూప, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ప్రచార వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న రాజారెడ్డి తదితరులు



గ్రామాలకు పంపిణీ చేస్తున్న బతుకమ్మ చీరలు

## గ్రామాలకు చేరిన బతుకమ్మ చీరెలు

బచ్చన్నపేట, అక్టోబర్ 3 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నుంచి గ్రామాలకు కేటాయించిన బతుకమ్మ చీరల పంపిణీ మంగళవారం ప్రారంభమైంది. ఎంపీడీవో రఘురామకృష్ణ ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయ టైపిస్టు కృష్ణకుమారి ఆధ్వర్యంలో గ్రామాలకు చీరలను తరలిస్తున్నారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శులకు సమాచారం అందించామని, వారు సిబ్బందితో వచ్చి చీరలు తీసుకెళ్లాలని కృష్ణకుమారి తెలిపారు. అలాగే ప్రభుత్వం అందించిన 34 స్పోర్ట్స్ కిట్స్‌ను కూడా గ్రామాలకు తలిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో శ్రీనాథ్‌రెడ్డి, పంకజ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎం గోవర్ధన్ సేవలు మరువలేనివి

దేవరుప్పుల, అక్టోబర్ 3: మాధాపురం ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేసి బదిలీపై వెళ్లిన దాసరి గోవర్ధన్‌కు మంగళవారం పాఠశాలలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ గోవర్ధన్ పాఠశాలకు చేసిన సేవలు మరువలేనివన్నారు. అనంతరం హెచ్‌ఎం గోవర్ధన్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం స్రవంతి, ఎంపీటీసీ యాకూనాయక్, ఉపసర్పంచ్ పంజాల శ్రీధర్, ఎస్‌ఎంసీ చైర్‌పర్సన్ ధరావత్ పద్మ, గోలి తిరుపతిరెడ్డి, అమరావతి, రాము, వసంత్‌రావు, మాధవి, జ్యోతి, శోభారాణి, రవి ఉన్నారు.



హెచ్‌ఎం గోవర్ధన్‌తో ఉపాధ్యాయులు, విద్యార్థులు

## బాధిత కుటుంబానికి నాయకుల పరామర్శ

కొడకండ్ల, అక్టోబర్ 3: మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు దూదిమెట్ల సోనబాబు సతీమణి అనారోగ్యంతో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి హైదరాబాద్‌లో మృతి చెందింది. మంగళవారం ఉదయం స్వగ్రామానికి భౌతికకాయాన్ని తీసుకురాగా బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సిందే రామోజీ పార్టీ శ్రేణులతో కలిసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో సర్పంచ్ వల్లూరి సైదులు, పార్టీ గ్రామ అధ్యక్షుడు మద్దెల భిక్షపతి, దేవస్థాన డైరెక్టర్ దుబ్బాక భాస్కర్‌రెడ్డి, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు వల్లూరి రామస్వామి, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీశ్‌గౌడ్, బొబ్బిలి కనకయ్య, యాదవ సంఘం కార్యదర్శి వల్లపు అనిల్ ఉన్నారు.



నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

దేవరుప్పుల, అక్టోబర్ 3: మండలంలోని కామారెడ్డిగూడెంలో మంగళవారం బీఆర్‌ఎస్ కార్యకర్త చింత ముత్తయ్య(70) అనారోగ్యంతో మృతి చెందగా, బీఆర్‌ఎస్ మండల నాయకులు మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల నాయకుడు పల్లా సుందర రాంరెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. మంత్రి దయాకర్‌రావు సూచన మేరకు బీఆర్‌ఎస్ కార్యకర్త కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్నట్టు తెలిపారు. పరామర్శించిన వారిలో సర్పంచ్ బిళ్ల అంజమ్మ, ఎంపీటీసీ మహ్మద్ జాకీర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎల్లబోయిన గిరియాదవ్, ప్రధాన కార్యదర్శి తాటిపల్లి మహేశ్, మాజీ సర్పంచ్ చింత సోమయ్య, నాయకుడు షబ్బీర్, యువజన నాయకులు గుండె రమేశ్, చింత యాదగిరి, గుండె మహేందర్, చింత పరశురాములు, యాకస్వామి, నరేందర్, ఉపేందర్ ఉన్నారు.

**CHAITANYA INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES**

(Approved by PCI, New Delhi, Affiliated to Kakatiya University)
Near Kazipet, Hyderabad Highway, Rampur (V), Kazipet (M), Hanumakonda (TS) – 506 151
Email : cipswarangal2007@gmail.com Cell No. 9246895795, 9246895798

**NOTIFICATION FOR B – CATEGORY ADMISSIONS INTO B.PHARMACY AND M.PHARMACY FOR THE ACADEMIC YEAR 2023-2024**

| Course | Branch | Total Intake | Category "B" Seats | EAMCET Code / PGECET Code |
|---|---|---|---|---|
| B.Pharmacy | B.Pharmacy | 100 | 30 | CIPH |
| M.Pharmacy | 1. Pharmaceutics | 15 | 04 | CIPH1 |
| | 2. Pharmaceutical Analysis | 15 | 04 | CIPH1 |
| | 3. Drug Regulatory Affairs | 15 | 04 | CIPH1 |
| | 4. Industrial Pharmacy | 15 | 04 | CIPH1 |

Applications are to be submitted on or before 06.10.2023. The admissions are made as per rules Govt. of Telangana & KU.

Sd./- **Secretary & Correspondent**